ఆంధ్రజ్యోతి



మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి: కలెక్టర్

కామారెడ్డిటౌన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): బక్రీద్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపుకోవాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో బక్రీద్ పండుగ సందర్భంగా పోలీసు, పశుసంవర్థక, రెవెన్యూ, రవాణా, మున్సిపల్ కమిషనర్‌లతోపాటు ఎస్పీ రాజేష్‌చంద్రతో కలిసి శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, మతసామరస్యానికి చిహ్నంగా బక్రీద్ పండుగను నిర్వహించుకునేలా పటిష్ఠ ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. గోవుల అక్రమరవాణా జరగకుండా చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలని పోలీసుశాఖకు సూచించారు. గోవులను రక్షించడంలో భాగంగా పోలీసుశాఖ వాహనాలను సీజ్ చేసినప్పుడు గోవులను గోశాలకు తరలించినప్పుడు వాటికి ఆహారం అందించడానికి మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు సహకారం అందించాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఏ వర్గానికి చెందిన వారైనా కఠినచర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం ఎస్పీ రాజేష్‌చంద్ర మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అదనపుకలెక్టర్ విక్టర్, ఏఎస్పీ చైతన్యరెడ్డి, ఆర్‌డీఓ వీణ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవాలి

జిల్లాలోని అన్నిప్రభుత్వ విభాగాలు తమకు కావాల్సిన ఇసుకను తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ ఆన్‌లైన్ పోర్టల్ సాండ్.తెలంగాణ.జీవోవి.ఇన్ ద్వారా మాత్రమే ఇసుకను బుక్‌చేయాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సూచించారు. స్థానిక అవసరాల నిమిత్తం 1, 2, 3 ఆర్డర్ స్ట్రీమ్‌లలో తీసే ఇసుకపై నిఘాను పటిష్ఠం చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, గనులు, భూగర్భశాఖ అధికారి నగేష్, టీజీఎండీసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ విఠలేశ్వర్, ఆర్‌అండ్‌బీ ఏఈ రవిశంకర్ పాల్గొన్నారు.

కేజీబీవీలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డిటౌన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొత్తగా ఇంటర్మీడియట్ ప్రారంభమైన కేజీబీవీ రాజంపేటలో పోస్టులకు తాత్కాలిక పద్ధతిలో పనిచేయుటకు అర్హులైన ఆసక్తిగల మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి జిల్లావాసులు మాత్రమే ఈనెల 9న సాయంత్రం 5గంటలలోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పీజీసీఆర్‌టీ పోస్టుకు ఇంగ్లీష్ సబ్జెక్టుతో పీజీ, బీఈడీ లేదా బీఏ, బీఈడీ/బీఎస్సీ, బీఈడీ, పీజీసీఆర్‌టీ ఫార్మా టెక్నాలజీ బీఫార్మసీ 55శాతం, ఎంఫార్మసీ 55శాతం మార్కులతో, ఎంటెక్ టెక్నాలజీ ఆఫ్ ఫార్మాసూటికల్స్ అండ్ ఫైన్‌కెమికల్స్, ఫార్మాడీ విత్‌ఫస్ట్ క్లాస్/ సెకండ్‌క్లాస్, పీజీసీఆర్‌టీ కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ ఎంఎస్సీ .టెక్స్‌టైల్స్ అండ్ క్లాతింగ్ హోంసైన్స్ సబ్జెక్టులో 50శాతం మార్కులతో పాసై ఉండాలని తెలిపారు.

● పత్తి విత్తనాలను విత్తుతున్న రైతులు



వానాకాలం సాగుపై ఆశలు!

- జిల్లాలో చల్లబడిన వాతావరణం
- అంతటా మోస్తరు వర్షాలు
- ముందస్తు వానలు సాగుకు ఎంతో మేలంటున్నరైతులు
- గత ఏడాది జిల్లాలో మొదట్లో వానలు లేక ఇబ్బందులు పడ్డ రైతులు
- ఈసారి భారీ వర్షాలు కురుస్తాయని అంచనాలతో పెరగనున్న పంట విస్తీర్ణం
- జిల్లా వ్యాప్తంగా 5.36 లక్షల ఎకరాలలో సాగు అంచనా

కామారెడ్డి, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది వానాకాలం పంటల సాగు పెరగనుంది. గత ఏడాది వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగును రైతులు చాలావరకు తగ్గించారు. యాసంగిలో పలుచోట్ల పంటలే సాగు చేయలేదు. అయితే ఈ ఏడాది వర్షాలు బాగా కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేస్తున్న నేపథ్యంలో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంవత్సరం మార్చ్, ఏప్రిల్, మే నెలల్లో జిల్లా వ్యాప్తంగా గతంలో లేనంత ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మే నెల ఎలా గడుస్తుందో అనుకుంటున్న తరుణంలో సరిగ్గా అకాలవర్షాలు కురుస్తున్న సమయంలోనే రాష్ట్రానికి నైరుతి రుతుపవనాలు తాకాయి. జిల్లాలో గత పక్షం రోజులుగా వర్షాలు కురువడం, తుపాన్‌ల ప్రభావంతో వర్షాకాలం మాదిరిగా పరిస్థితులు మారాయి. జూన్ మొదటివారంలోనే రాష్ట్రాన్ని నైరుతి రుతుపవనాలు వచ్చాయి. ప్రస్తుతం ఇటీవల కురిసిన వర్షాలకు జిల్లాలోని రైతులు ఇప్పటికే వేసవి దుక్కులను సిద్ధం చేసుకుంటున్నారు. వర్షాలు పడుతున్న సందర్భంగా విత్తనాలు వేసుకుంటే పంట తొందరగా రావడంతో వర్షాధార పంటలకు ఇబ్బందులు తలెత్తవు. గత ఏడాది వర్షాలు మొదట్లో సరిగ్గా కురవనందున పత్తి, సోయా, మొక్కజొన్న పంట రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పంట దిగుబడులు తగ్గిపోవడంతో పాటు చీడపీడల బెడదతో సతమతమయ్యారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో ఈసారి ఆ కష్టాలు ఉండవని భావిస్తున్నారు. వేసవి తాపంతో ఉన్న భూములు వర్షపుతడిని పీల్చుకుని సాగుకు యోగ్యంగా మారాయి. జిల్లాలోని అన్ని మండలాల్లో దాదాపు ఇదే పరిస్థితి.

● ఆశజనకంగా వర్షపాతం

జిల్లాలోని అన్ని మండలాల్లో గత పక్షం రోజుల నుంచి వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. ఇప్పటికే రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకడంతో ప్రతీరోజు ఏదో ఒకచోట చిరుజల్లులు పడుతునే ఉన్నాయి. దీంతో సాగుకు భూములను సిద్ధం చేసుకోవడానికి వర్షాలు ఉపయోగపడుతున్నాయి. ఇప్పటివరకు సాధారణ వర్షపాతం కంటే ఎక్కువే నమోదైంది. గత ఏడాది ఇప్పటివరకు 21.03 మి.మి వర్షపాతం నమోదు కాగా ఈఏడాది 53. 1మి.మి వర్షపాతం నమోదైంది. 10 మండలాల్లో సాధారణంకంటే ఎక్కువే వర్షాపాతం నమోదుకావడం విశేషం. అయితే కురుస్తున్న వర్షాలతో ఆరుతడి పంటలకు ఎంతో మేలు చేకూరనుంది. ఇప్పటికే జుక్కల్, బిచ్కుంద, మద్నూర్, పెద్దకొడప్‌గల్, సదాశివనగర్, గాంధారి, రామారెడ్డి, రాజంపేట, తాడ్వాయి మండలాల్లో ఆరుతడి పంటలైనసోయా, పత్తిమొక్కజొన్న పప్పుదినుసుపంటలను విత్తనాలను విత్తుతూ సాగుచేస్తున్నారు. మరికొన్ని చోట్ల వరి సాగు కోసం దుక్కులను దున్నుతూ నారుమళ్లను సిద్ధం చేసుకుంటున్నారు.

● జిల్లా సాగు అంచనా 5.36 లక్షల ఎకరాలు

ఏటా వానకాలంలో వ్యవసాయశాఖ సాగు అంచనా సిద్ధం చేస్తుంది. అందుకు తీసుకోవాల్సిన చర్యలతో పాటు రైతులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.ఈసారి వానకాలం సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 5,36,140 ఎకరాలలో వివిధ పంటలు సాగవుతాయని అంచనా వేశారు. ఇందులో ఎక్కువగా వరిపంట సాగవుతుందని నిర్ణయించారు. ఈ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా వరి3,18,342 ఎకరాలలో, సోయాబిన్ 84,220 ఎకరాలలో, మొక్కజొన్న 52,016 ఎకరాలలో, పత్తి 34,459 ఎకరాలలో, కందులు 21,300 ఎకరాలలో, మినుములు 2,993 ఎకరాలలో, పెసర్లు 4347 ఎకరాలలో, చెరుకు 4100 ఎకరాలలో ఇతర పంటలు 2200ల ఎకరాలలో సాగవుతాయని అంచనావేశారు. ఈ పంటల సాగుకు తగ్గట్టుగా 1,10,284 క్వింటాళ్లలో విత్తనాలను అందుబాటులో ఉంచారు. ఎరువుల కొరత ఏర్పడకుండా యూరియా 5,908 మెట్రిక్ టన్నులలో డీఏపీ 13,143 మెట్రిక్ టన్నుల్లో, పోటాష్ 8,696 టన్నుల్లో, కాంప్లెక్స్‌లు 33,250 మెట్రిక్ టన్నులలో అందుబాటులో ఉంచారు. ఇప్పటికే రైతులు ఆరుతడి పంటలకు సంబంధించి సోయా, మొక్కజొన్న, పత్తి, పప్పుదినుసు పంటలకు సంబంధించి విత్తనాలను, పచ్చిరొట్ట విత్తనాలను కొనుగోలు చేసి సాగుకు సిద్ధమవుతున్నారు.



రేషన్ పంపిణీకి సర్వర్ సమస్య

- మూడు నెలల రేషన్ కోసం రేషన్ షాపులకు పరుగులు తీస్తున్న లబ్ధిదారులు
- నూతన సాఫ్ట్‌వేర్‌పై రేషన్ డీలర్లకు అవగాహన కరువు

7

అసంపూర్తిగా అభివృద్ధి పనులు

- నిలిచిన భవన నిర్మాణాలు
- రోజులు గడుస్తున్నా కదలని పనులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

7

చిరుజల్లులకే చిత్తడి చిత్తడి!

- అసంపూర్తిగా కోనాపూర్ - భూషన్‌పేట్ రహదారి
- బురదలో కూరుకుపోతున్న వాహనాలు
- ఇక్కట్లు పడుతున్న గ్రామస్థులు





బ్యాక్‌వాటర్‌లోంచి మృతదేహాలను తీసుకువస్తున్న దృశ్యం

నిజాంసాగర్‌లో గల్లంతైన
మృతదేహాల వెలికితీత

- మృతుల్లో ఇద్దరు విద్యార్థులు, ఓ మెకానిక్
- నిజాంసాగర్ ప్రాజెక్టు పరిసరాల ప్రాంతం వద్ద విందు
- బ్యాక్ వాటర్‌లో ఈతకు వెళ్లి నీట మునిగిన యువకులు
- పోస్టుమార్టం అనంతరం మృతదేహాల అప్పగింత
- నిజాంసాగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

నిజాంసాగర్/ఎల్లారెడ్డిరూరల్, జూన్3 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో గల్లంతయిన ఇద్దరు విద్యార్థులు, ఓ మెకానిక్ మృతదేహాలను మంగళవారం నిజాంసాగర్ పోలీసులు వెలికి తీశారు. మృతదేహాలను ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి బాధిత కుటుంబాలకు మృతదేహాలను అప్పగించారు. ఎల్లారెడ్డి, నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాలకు చెందిన 12మంది యువకులు క్రికెట్ ఆడేందుకు నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ శిఖం భూమి ప్రాంతానికి సోమవారం వెళ్లారు. అక్కడ కొందరు యువకులు క్రికెట్ ఆడారు. ఒక్కొక్కరు రూ.300 చొప్పున పోగు చేసుకొని నిజాంసాగర్ ప్రాజెక్టు పరిసరాల ప్రాంతంలో ఓ లొకేషన్‌ను ఎంపిక చేసుకొని విందు చేసుకున్నారు. వీరిలో కొంతమంది యువకులు స్నానం చేసేందుకు బ్యాక్‌వాటర్‌లో దిగారు. ఇందులో మహమ్మద్‌నగర్, అనస్‌పల్లి గ్రామానికి చెందిన మధుకర్ గౌడ్ (17), ఎల్లారెడ్డి మండలం సోమర్‌పేట చెందిన హర్షవర్ధన్ (17), ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన నవీన్ (23) ఈత రాక నీట మునిగి గల్లంతు కాగా.. వీరి మృతదేహాలను పోలీసులు మంగళవారం వెలికితీశారు. మృతులు మధుకర్‌గౌడ్ పదవ తరగతి పాస్ కాగా, హర్షవర్ధన్ ఇంటర్ (మిగతా 8వ పేజీలో..)



హర్షవర్ధన్, మధుకర్‌గౌడ్ మృతదేహాలు

ఇంకుడు గుంతలతో
వర్షపు నీటిని ఒడిసిపట్టాలి

సదాశివనగర్, జూన్3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో వరద నీటిని ఇంకుడు గుంతల ద్వారా ఒడిసి పడితే భూగర్భజలాలు వృద్ధి చెందుతాయని అదనపు కలెక్టర్ చందర్‌నాయక్ అన్నారు. మండలంలోని తిమ్మాజీవాడలో మంగళవారం ఇంకుడు గుంతల పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షానికి వచ్చే వరద చేరే ప్రాంతాలు, పల్లపు ప్రాంతాలను గుర్తించి పెద్దఎత్తున ఇంకుడు గుంతను చేపట్టాలని అన్నారు. గ్రామంలోని అన్ని నీటి దారులను దానిలోకి వెళ్లేలా చేస్తే భూగర్భ జలాలు పుష్కలంగా పెరుగుతాయని అన్నారు. ఊరుచివరలో డ్రైనేజీ నీటిని కూడా గుంతలోకి మళ్లిస్తే బాగుంటుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సతీష్‌యాదవ్, ఎంపీడీవో సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.



ఇంకుడు గుంతల పనులను ప్రారంభిస్తున్న దృశ్యం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో, తపస్ నాయకులు

బడిబాట పోస్టర్ ఆవిష్కరణ

కామారెడ్డి టౌన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో బడిబాట పోస్టర్‌లను డీఈవో రాజు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్పించి పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు సంస్కారం, వారిలో నైతిక విలువలు పెంపొందించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పుల్లం రాఘవ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు రామచంద్రం,జిల్లా బాధ్యులు లక్ష్మీపతి, ఆంజ నేయులు, రాజశేఖర్, సత్యనారాయణ, పవన్‌కుమార్, దత్తాచారి, సంతోష్ పాల్గొన్నారు.



యోగా వాక్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఆర్‌డీఓ

కామారెడ్డిలో యోగా వాక్

కామారెడ్డిటౌన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకల సందర్భంగా మంగళవారం ఆయూష్ విభాగం ఆధ్వర్యంలో పతంజలి యోగా సంస్థ సహకారంతో జిల్లాకేంద్రంలో యోగావాక్ నిర్వహించారు. ఈ వాక్‌ను ఆర్‌డీఓ వీణ జెండా ఊపి వాక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక, శారీరక దృఢత్వం పెరుగుతుందని, ప్రతి రోజు జీవనశైలిలో యోగాను భాగంగా చేసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. రాబోయే కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండి, రోగ నిరోధకశక్తిని పెంచుకోవాలని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న మాటలో ఎంతో అంతర్యం ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆయుష్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఆకుల శ్రీకాంత్, వైద్యాధికారులు వెంకటేశ్వర్లు, దేవయ్య, నీలమాల, విజయ,విజయలక్ష్మీ, చైతన్య, నహిద, వైద్య సిబ్బంది గోపాల్, శ్రీనివాస్, మహమ్మద్, యోగాశిక్షకులు, పతంజలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు తీస్తున్న నిర్లక్ష్యం!

- జిల్లాలో ఈతకోసం వెళ్లి ఊపిరి వదులుతున్న పిల్లలు, యువకులు
- ప్రాణం మీదకు వస్తున్న సరదా
- ఈతకు వెళ్లి కొందరు.. చేపల వేటకని మరికొందరు
- ప్రమాదవశాత్తు నీటమునిగి మరికొందరు మృత్యువాత

కామారెడ్డి టౌన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): వేసవికాలం వచ్చిందంటే చాలు ఉక్కపోత నుంచి ఉపశమనం కోసం గ్రామీణ ప్రాంతాల్లో స్థానికంగా ఉండే పిల్లలు, యువకులు సరదాగా ఈత కోమని, చేపలు పట్టేందుకని చెరువులు, కుంటలు, కాలువలు ప్రాజెక్ట్‌లకు వెళ్తంటారు. అయితే ఆ సరదా కాస్త నిర్లక్ష్యంగా మారి ప్రాణాలు తీస్తోంది. చెరువుల్లో, కాలువల్లో లోతును చూడకుండానే సరదా కోసం ఈత వచ్చిన రాకున్న అందులో దూకి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న సంఘటనలు జిల్లాలో చోటు చేసుకుంటున్నాయి. జిల్లాలో పలు చెరువులు, కుంటలు, కాల్వల్లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడి మునిగి ప్రాణాలు కోల్పోయినవారు గత ఆరునెలల కాలంలోనే పదుల సంఖ్యలో ఉన్నారు. రెండురోజుల క్రితం నిజాంసాగర్ బ్యాక్‌వాటర్‌లో స్నానం చేసేందుకు వెళ్లి ముగ్గురు యువకులు మృత్యువాత పడ్డారు. ఫిబ్రవరిలో జిల్లాకేంద్రంలో కుంటలో చేపలు పట్టేందుకువెళ్లి ఇద్దరు పిల్లలు నీటి కుంటలో పడి మృతిచెందారు.

● అకాలవర్షాలతో చెరువులు, కుంటల్లో నీరు..

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌లోని ఆయా మండలాల్లో, గ్రామాల్లో గల చెరువులు, కుంటలు, కాలువలు, ప్రాజెక్ట్‌లు ఇటీవల కురిసిన వర్షాలకు కొద్దిమేర నీటితో కళకళలాడుతున్నాయి. నిజాంసాగర్, పోచారం, కౌలాస్ ప్రాజెక్ట్‌లు ఈసారి కొద్దిమేర నీటితో ఉన్నాయి. ప్రాజెక్ట్‌లే కాకుండా పెద్దపెద్ద చెరువులు, కుంటల్లోను నీటి నిలువలు ఉన్నాయి. అయితే వేసవి సెలవులు ఇంకా ముగియనుందున స్థానికంగా ఉండే పిల్లలు,యువత, సరదాగా ఈతకోసం ఈ జలశయాల వైపు వెళ్తన్నారు. ప్రతీ ఏటా వేసవి కాలంలో ఏదో ఒక చెరువుల్లోను, కుంటల్లోను, కాలువల్లోనూ ప్రాజెక్ట్‌లలో ఈత కోసం, చేపలు పట్టేందుకు వెళ్లి జలసమాధి అయిన సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి.

ప్రాణాల మీదకు తెస్తున్న నిర్లక్ష్యం

ఈత సరదాతో కొందరు, ప్రమాదవశాత్తు మరికొందరు నీట మునిగి చనిపోతున్నారు. జిల్లాలో గత ఆరునెలల కాలంలో పదులసంఖ్యలో నీళ్లలో మునిగి ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. వేసవి సెలవుల్లో పలువురు ఈత కొట్టేందుకు జలశయాల వద్దకు వెళ్తున్నారు. చేప లవేటకు వెళ్లినవారు ప్రమాదవశాత్తు చనిపోతున్నారు. జిల్లాలో ఇటీవల కాలంలో నీటమునిగి చనిపోయిన వారి సంఖ్య పెరుగుతోంది. ఎల్లారెడ్డి, నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాలకు చెందిన ముగ్గురు యువకులు మధుకర్, నవీన్, హర్షలు క్రికెట్ ఆడి నిజాంసాగర్ బ్యాక్ వాటర్‌లో స్నానం చేసేందుకు నీటిలో దిగి ఈతరాక ఆ నీటిలో మునిగి చనిపోయారు. గత ఫిబ్రవరి నెలలో కామారెడ్డి మున్సిపల్ పరిధిలో నివాసం ఉండే సంతోష్, జగన్నాథం శివలు రామేశ్వర్‌పల్లి కుంటలో చేపలు పట్టేందుకు వెళ్లి నీటి కుంటలో పడి మృతిచెందారు. ఇలా జిల్లాలోని అనేక మండలాల్లో ఎందరో ఈత సరదా, చేపలు పట్టేందుకు వెళ్లి మృత్యువాత పడ్డారు. ఈత రానివారైనా, ఈత వచ్చిన వారైనా నీటి దగ్గర జాగ్రత్తగా ఉండాలి. కానీ చాలామంది చెరువులు, కుంటల లోతు తెలుసుకోకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండానే సరదాగా ఈత కొట్టడానికి వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారు. మరికొందరు ఈత రాని వారు నేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈక్రమంలో (మిగతా 8వ పేజీలో..)



చేపలు పట్టేందుకు వెళ్లి కుంటలో పడి చనిపోయిన పిల్లలు (ఫైల్)



నగరంలో మాట్లాడుతున్న రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్



జల్లాపల్లిలో రికార్డులను పరిశీలిస్తున్న బోధన్ సబ్ కలెక్టర్



తాళ్లరాంపూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ మల్లయ్య

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

● రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్

నిజామాబాద్ అర్బన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన భూభారతి చట్టం ద్వారా రైతుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అవుతాయని రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ అన్నారు. నగరంలోని సీఎస్ఐ మైదానంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి పోర్టల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు లాభం చేకూర్చేందుకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన ధరణి స్థానంలో ఈ నూతన భూభారతి పోర్టల్‌ను రూపొందించిందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ప్రతీ రైతుకు ఆధార్ కార్డు లాగా భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని గ్రామస్థాయిలోనే రెవెన్యూ సేవలు, చట్ట బద్ధ హక్కుల నమోదు, సాదాబైనామాల క్రమబద్ధీకరణ, పకడ్బందీగా మ్యుటేషన్, భూ రికార్డుల సవరణ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి యొక్క రైతు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో నార్త్ ఎంఆర్‌వో విజయ్‌కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కోటగిరి: భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, భూ సమస్యలు ఉన్న వారు రెవెన్యూ సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పేర్కొన్నారు. పొతంగల్ మండలంలోని జల్లాపల్లి గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సును బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. జల్లాపల్లి గ్రామంలో సుమారు 40కి పైగా వివిధ రకాల దరఖాస్తులు వచ్చాయి. పట్టాపాస్ బుక్కుల్లో ఉన్న భూమికి, సాగులో ఉన్న భూమికి తేడా ఉండడంతో పాటు పాస్ బుక్‌లో సర్వే నెంబర్లు, పేర్ల నమోదులో తప్పులు దొరినట్లు పలువురు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గంగాధర్, ఉప తహసీల్దార్‌లు అజీజ్, మధు తదితరులున్నారు.

బోధన్‌రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. మంగళవారం సాలూర మండలంలోని మందర్నా గ్రామంలో రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న స్థానిక తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఎప్పటికప్పుడే రైతుల సమస్యలను పరిష్కరించేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం నాగన్‌పల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో రైతుల దరఖాస్తులను స్వీకరించారు. రైతుల సమస్యలను వెంటవెంటనే పరిష్కారం అయ్యేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ తహసీల్దార్ విఠల్, సాలూర మండల తహసీల్దార్ శశిభూషణ్, మందర్నా రవి, రైతులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎర్గట్ల: భూ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని తాళ్ళరాంపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా గ్రామంలోని పలువురు రైతుల నుండి భూ సమస్యలు, పాస్ బుక్ సమస్యలు, రీ సర్వే, ముటేషన్‌కు సంబంధించి రైతుల నుండి 78 దరఖాస్తులు స్వీకరించారు. రైతులు తమ సందేహాలను రెవెన్యూ సదస్సుల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సదానంద్, కిరణ్, సుధాకర్, రాకేష్, వెంకటేష్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి (ఆర్‌వోఆర్) చట్టం రైతులకు మేలు చేస్తుందని రైతుల వద్దకే ప్రభుత్వం పేరుతోనిర్వహిస్తున్న రెవెన్యూసదస్సులు మంగళవారం సిరికొండ మండలం రావుట్ల, గడ్కోల్ గ్రామాల్లో ప్రారంబమయ్యాయి. రావుట్లలో తహసీల్దార్ రవీందర్‌రావు, గడ్కోల్లో నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ రెవెన్యూ సదస్సులనుప్రారంబించి రైతుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు.ఈ సదస్సులకు రైతులు తరలివచ్చి తమ భూముల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధరఖాస్తులు చేసుకున్నారు. సదస్సు ప్రారంబంలో తహసీల్దార్ రవీందర్‌రావు, నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ భూముల సమస్యలు ఉన్న ధరఖాస్తులు చేసుకోవాలని ప్రష్కారం కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెల్తామని రైతులకు హామీ ఇచ్చారు.

మోపాల్: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి సదస్సులను నిర్వహిస్తుందని మోపాల్ మండల తహశీల్దార్ రామేశ్వర్ అన్నారు. మంగళవారం మండలంలోని రాణాకుర్దు గ్రామంలో భూభారతి సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైతులు వివిధ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారం కోసమే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో భూభారతి సదస్సు కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. వారం రోజుల పాటు ఈ సదస్సులు మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా రెవెన్యూ అధికారులకు వినతిపత్రాల ద్వారా సమర్పించాలని కోరారు. సదస్సుకు వచ్చిన రైతుల వద్ద నుండి దరఖాస్తులను అధికారులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మండల స్థాయి అధికారులతో పాటు మాజీ సర్పంచులు జలేందర్‌రెడ్డి, నారాయణ రెడ్డి, సూర్యరెడ్డి, అనంత్‌రెడ్డి, వీడీసీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మాక్లూర్: మండలంలోని చిన్నాపూర్ గ్రామంలో మంగళ వారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు.ఈసందర్భంగా తహసీల్దార్ శేఖర్ భూభారతి పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలు ధరఖాస్తులను స్వీకరించారు.ఈకార్యక్రమంలో రెవెన్యూసిబ్బందితోరైతులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని నారాయణపేట్, మనోహర బాద్ గ్రామంలో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ రెండు గ్రామాలలో జరిగిన రెవెన్యూ సదస్సులో తమ భూసమస్యలను పరిష్కరించాలని రైతులు ధరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్మయ్,ఆర్ఐప్రవీణ్,ప్రజాప్రతినిదులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

బాల్కొండ: బాల్కొండ మండలం జలాల్‌పూర్ గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబందించిన సమస్యలను పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని సూచిచారు. రైతుల నుంచి 23 ధరఖాస్తులు రాగా వాటిని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకునే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నదని ఈ సదావకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షులు పాలెపు నర్సయ్య అన్నారు. మంగళవారం కమ్మర్‌పల్లి మండలం నాగాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సును మండల తహసీల్దార్ ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కప్పదండి అశోక్, బషీరి అశోక్ ఆర్ శరత్, రెవెన్యూ సిబ్బంది, స్థానిక రైతులు రైతులు పాల్గొన్నారు.

మోర్తాడ్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి మూడో విడత రెవెన్యూ సదస్సులను రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని వడ్యాట్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సులో రైతులు తమ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రంజిత్, ఎంఆర్ఐ నగేష్, సర్వేయార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రెంజల్: భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా మంగళవారం నుండి రెవెన్యూ సదస్సులు ప్రారంభించినట్లు తహసీల్దార్ శ్రావణ్ కుమార్ అన్నారు. మండలంలోని సాటాపూర్ గ్రామంలో రైతు వేదికలో రెవెన్యూ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి గ్రామంలో రైతులకు భూభారతి చట్టంపై అవగాహన కల్పించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆగస్టు 14వ తేదిలోపు భూభారతి కింద వచ్చిన అర్జీలను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పరిష్కరించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవికుమార్, మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్, నాయకులు జావీదోద్దీన్, జాదవ్ గణేష్, రాంచందర్ తదితరులున్నారు.

భీమ్‌గల్: భూభారతి ఆర్‌వోఆర్ చట్టం ద్వారా భూసమ స్యలకు పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్ అన్నారు. మంగళవారం భీమ్‌గల్‌లో రెవెన్యూ సదస్సులో రైతుల భూసమస్యల అర్జీలను స్వీకరించారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు స్వామి, నర్సయ్య, లక్ష్మణ్;సర్వసమాజ్ అధ్యక్షుడు నీలంరవి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆలూర్: భూభారతి చట్టంతో భూసమస్యలకు సత్వరపరిష్కారం లభిస్తుందని ఆర్డీవో రాజాగౌడ్ అన్నారు. మంగళవారం మిర్ధాపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆర్డీవో హజరయ్యారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. రైతుల దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఆర్ఐ అరవింద్, ప్రశాంత్, రేనాబాయ్, శ్రీజ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలూర్ రూరల్: ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకొని భూసమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ సుజాత, రెవెన్యూ అధికారులు దశరత్, వేణు, జలందర్, రత్నాకర్, ధనుంజయ్, ప్రమోద్, స్వాతి, పూజ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని యంచ, అనంతగిరిలలో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భూభారతి కొత్త చట్టంకు సంబంధించిన రెవెన్యూ సదస్సులో యంచలో 15, అనంతగిరిలో 16దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట రమణ, నాయబ్ తహసీల్దార్ రంజిత్ కుమార్, దేవిసింగ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

వర్ని: భూభారతి కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వర్ని తహసీల్దార్ సాయిలు పేర్కొన్నారు. నిరుపేద రైతుల భూములను అడ్డదారిలో పట్టాలు పొందిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు.

20వేల ఇళ్ల నిర్మాణాలే లక్ష్యం

● పాత ఇళ్లకు బిల్లులు ఇచ్చే ప్రసక్తే లేదు : ఎమ్మెల్యే పోచారం



వర్నిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం

వర్ని,జూన్3(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ నియోజకవర్గంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 11వేల ఇళ్ల నిర్మాణాలు చేపట్టామని, మరో 9వేల ఇళ్లతో 20వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం వర్ని మండల కేంద్రంలో నాలుగు మండలాలకు చెందిన 803మంది ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లబ్దిదారులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో గూడు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇంటి నిర్మాణం కోసం లబ్దిదారులు ఒక్క పైసా కూడా లంచం ఇవ్వరాదని సూచించారు. లబ్దిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని లోడింగ్, రవాణా చార్జీలు మాత్రమే చెల్లించాలని కోరారు. నాలుగు నుంచి ఆరు వందల చదరపు గజాలలో సింగిల్, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను సొంత స్థలాల్లో నిర్మించుకోవఆలని ఎమ్మెల్యే కోరారు. ఆడబిడ్డల ఆత్మ గౌరవం కాపాడేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇల్లు, ఇల్లాలు, తోడు, నీడ కోసం నిర్మించే ఇల్లు నిర్మాణం పూర్తయ్యే వరకు విడతల వారిగా 5లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పాత ఇళ్లకు బిల్లులు వచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. లబ్దిదారులు తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు. రెండో విడత అర్హులకు ఇళ్లను మంజూరు చేస్తామని, ప్రస్తుతం ఇల్లు కట్టాలని ఉంటే వారు జాబితాలో పేరు లేకుంటే నేరుగా గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తే వారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పత్రం జారీ చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మైనారిటీ నాయకుడు భారీ,మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్, వైస్ చైర్మన్ గోపాల్,విండో చైర్మన్ సాయిబాబా,నేమాని వీర్రాజు, హరిదాసు, వర్ని, రుద్రూరు,మోస్రా, చందూర్ మండలాల అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

నారాయణపేట్‌లో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న తహసీల్దార్ కిరణ్మయి

జక్రాన్‌పల్లి ,జూన్ 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని నారాయణపేట్ గ్రామానికి చెందిన 11 మందికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను తహసీల్దార్ కిరణ్మయి మంగళవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన మీనాకు రూ. 60వేలు, గంగవ్వకు రూ. 14500, వైష్ణవికి 11500 లు, లక్ష్మీకి 20వేలు, రాజేశ్వర్‌కు 8వేలు, సీహెచ్ లక్ష్మికి 8వేలు, సాయమ్మకు 15వేలు, ఎస్ లక్ష్మికి 8500లు, బుచ్చమ్మకు 60వేలు, బి. లక్ష్మికి 49వేలు, కే. మల్లేష్‌కు 51వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె అందజే శారు. ఈ సందర్భంగా సీఎంఆర్ చెక్కులను మంజూరు చేయించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి వసంత్‌రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు సోమరాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం సాయిరెడ్డి, కే. జీవన్‌రెడ్డి, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

సిరికొండ: అనారోగ్యానికి గురైన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళ వారం పంపిణీ చేశారు.సిరికొండ మండలంలోని మూషీర్‌నగర్,కొండపూర్,గడ్డమీది తండా, జగదాంబ తండాల్లో బాధితులకు చెక్కులను అందజేశారు.ఈకార్యక్ర మంలో గజన్‌లాల్,రమేష్,రవీ, శ్రీధర్,చంద్రాగౌడ్, బుచ్చన్న, కిషోర్‌గౌడ్, జగన్, గౌసొద్దిన్, ప్రవీణ్‌నాయక్, బల్‌రాం,కిషన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్: వేల్పూర్ మండలం పచ్చల నడ్కుడ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ చెక్కుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సునీల్ కుమార్‌లకు లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుడాల మోహన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు టక్కరి గంగాధర్, నాయకులు గట్టువతల నర్సయ్య, భూమన్న, చక్రపాణి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఈద్గాను సందర్శించిన మున్సిపల్ అధికారులు



ఈద్గాను సందర్శిస్తున్న మున్సిపల్ కమిషనర్

బోధన్‌రూరల్,జూన్3(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని ఈద్గాను మంగళవారం మున్సిపల్ కమిషనర్‌తో పాటు మైనారిటీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రానున్న బక్రీద్ పండుగకు ఈద్గాలో ప్రత్యేక నమాజ్ కోసం అన్ని ఏర్పాట్లను చేపడతామన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పండుగ రోజు ఈద్గా ప్రాంతంలో నమాజ్, ప్రత్యేక ప్రార్థనల కోసం ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈద్గా పరిసరా ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ విఠల్, మున్సిపల్ డీఈ యోగేష్, ఎంఐఎం పట్టణ అధ్యక్షులు మీర్ ఇలియాజ్ అలీలతో పాటు ఎంఐఎం, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్గుల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

జక్రాన్‌పల్లి,జూన్ 3(ఆంధ్రజ్యోతి):మండలంలోని అర్గుల్‌లోని మైత్రి గార్డెన్‌లో మంగళవారం 2000- 2001 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25 ఏళ్ల అనంతరం కలుసుకున్నా విద్యార్థులు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, మధుసుదన్, సంతోష్‌రెడ్డి, గులాబ్ నబీఅజాద్, కే. మధుసుదన్‌లను సన్మానించారు. అనంతరం విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఉత్సహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గడ్డం చిన్నారెడ్డి, రాము, సురేందర్, ప్రదీప్‌రెడ్డి, రవి, జనార్ధన్, సాయిలు, శివ, రుషిలాల్, పద్మ, గీతా, సుజాత, స్వప్న, శారద, రోజా, సంధ్యరాణి, నాగమణి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్

ఆర్మూర్ టౌన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో పారిశుధ్య పనులను మంగళవారం మున్సిపల్ కమీషనర్ రాజు పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 23, 25వ వార్డులలో పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ వ్యర్థ పదార్థాలను డ్రైనేజీలలో పారివేయకుండా మున్సిపల్ ట్రాక్టర్‌కు అందజేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరి ఇన్‌స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, కాంగ్రెస్ నాయకులు భూపేందర్, వార్డు ఆఫీసర్ పృథ్వీరాజ్, సారిటరీ జవాన్లు గోపి,పాల్గొన్నారు.

చెరువులో జారి పడి యువకుడి దుర్మరణం

కోటగిరి,జూన్3(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండల కేంద్రానికి చెందిన జెట్టి గోపాల్ (21)అనే వ్యక్తి చెరువులో పడి మృతి చెందినట్లు కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు. మూడు రోజుల క్రితం గోపాల్ ఇంటి నుంచి పొతంగల్ చెరువు వద్దకు వెళ్లాడు. చెరువులో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. మంగళవారం ఉదయం చెరువులో మృతదేహం బయట పడడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహన్ని వెలికి తీసి మృతుడు జెట్టి గోపాల్‌గా గుర్తించారు. మృతుడి అక్క సురేఖ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నడ్పి గంగాధర్ (ఫైల్)

మాక్లూర్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మాక్లూర్ పోలీస్ స్టేషన్‌పరిధిలోని ముల్లంగి గ్రామ శివారులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నడ్పి గంగా దర్ (62) అనే వ్యక్తి మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతుడు గంగాధర్ మాదాపూర్ నుంచి ద్విచక్ర వాహనంపైస్వగ్రామానికి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో గంగాధర్ అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుని కుమారుడు రాజుపోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

విజయ్ కాలేజీ విద్యార్థినికి ప్రతిభ పురస్కారం

మాక్లూర్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మాక్లూర్ మండలం దాస్‌నగర్‌లోని విజయ్ కాలేజీ ఆఫ్ ఫార్మసి విద్యార్థిని బొబ్బిలి శరణ్య ప్రతిభ పురస్కారం పొందారు. జేఎన్‌టీయు ఫార్మసి కాలేజీలల్లోని విద్యార్థులలో బెస్ట్ అవుట్ గోయింగ్ విద్యార్థినిగా గోల్డ్ మెడల్ సాధించడంతో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవవర్మ చేతులు మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, కిసాన్ కుమార్‌రెడ్డి, వైస్ చాన్స్‌లర్ డాక్టర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దొండ తీగలను కోసిన గుర్తు తెలియని వ్యక్తులు

నవీపేట,జూన్3(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోకన్‌పల్లి పంచాయతీ పరిధిలోని సలీంఫారంలో సోమవారం రాత్రి గ్రామానికి చెందిన ఒక రైతుకు చెందిన దొండ తీగలను గుర్తు తెలియని వ్యక్తులు కోసి వేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఒక రైతు ఎకర విస్తీర్ణంలో దొండపంటను సాగు చేస్తున్నారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తోటలోకి వెళ్లి సుమారు 10గుంటల విస్తీర్ణంలో ఉన్న దొండ తీగలను కోసివేశారు. ఈ విషయంపై మంగళవారం సాయంత్రం పోలీసులు గ్రామానికి వెళ్లి విచారణ జరిపారు.ఈ విషయంపై ఏఎస్ఐ మోహన్‌రెడ్డిని వివరణ కోరగా.. తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

బోధన్‌రూరల్,జూన్3(ఆంధ్రజ్యోతి): అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్లను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా మొయినోద్దీన్ అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని శర్బత్ కెనాల్ తదితర వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యటించారు. ఈసందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇంటిని సైతం అందించలేదన్నారు. పేద వారి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శరత్ రెడ్డి, దాము, హరికాంత్ చారి, కపడే కలీంలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు తదితరులఉ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులు ముగ్గుపోసి భూమిపూజ చేశారు. ఇందిరమ్మ ఇండ్లుమంజూరైన లబ్ధిదారులు వెంటనే పనులను ప్రారంబించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులుకాటిపల్లి నర్సారెడ్డి,వినోద్,వసంత్‌రావు, తిరుపతి పాల్గొన్నారు.

వేల్పూర్: వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎంపీవో సాయిలు, కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు వారు సూచించారు. ఇండ్లు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్, రాష్ట్ర విత్తనాభివృద్ధి చైర్మన్ అన్వేష్‌రెడ్డిలకు లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగు అనీల్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు జేమ్స్ గంగారెడ్డి, జీజీ రెడ్డి, సొడ శ్రీనివాస్, వినోద్, ప్రభాకర్, పద్మరావ్, సి. నర్సయ్య, సొడ నర్సయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండలంలోని కమలాపూర్ గ్రామంలో మంగళవారం 37 మంది లబ్ధిదారులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల ప్రసిడింగ్‌లను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులందరూ సకాలంలో నిర్మించుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రతినిధులు పెద్దోళ్ల శ్రీనివాస్, న్యాసరాజేశ్వర్, గోపాల్, ఆశరెడ్డి, రాజేందర్, సాయిబాబా, నడిపి పోశన్న, అనీల్, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: జగదాండ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి పంచాయతీ కార్యదర్శి శ్రీధర్‌తో కలిసి కాంగ్రేస్ పార్టీ నాయకులు మంగళవారం మార్కౌటింగ్ చేసి ముగ్గు పోయించారు.నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ రేకుపల్లి భూపతిరెడ్డి ఆదేశాలతో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు నరేష్ సహకారంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేసి నిర్మాణానికి ముగ్గు పోయించి పనులు ప్రారంబానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రవి నాయక్,పార్టీ నాయకులు ప్రవీణ్‌నాయక్, బల్‌రాం నాయక్, గోపాల్,భూపతి,లాల్సింగ్,గంగాధర్,గణేష్,పంచాయతీ కార్యదర్శి శ్రీదర్ తదితరులు పాల్గోన్నారు.



జగదాంబ తండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ దృశ్యం

రైతులకు విత్తనాల పంపిణీ



కోటగిరిలో వరి విత్తనాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

మాక్లూర్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో మంగళవారం రుద్రూర్ ప్రాంతీయ పరిశోధన కేంద్రం ద్వారా పెసర్లు వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఆర్డీఆర్ 1200 వెరైటీ రకం 10 కేజీ ల వడ్ల బస్తాతో పాటు ఎంజీజీ 347 పెసర్లు 3 కేజీల బస్తాలను అందజేశారు. మండలంలోని 21 రెవెన్యూ గ్రామా లలో 42 వడ్ల బస్తాలతో పాటు 21 పెసర్లను పంపిణీ చేశారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి పద్మ కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

వేల్పూర్: వేల్పూర్ రైతు వేదిక వద్ద ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ సహకారంతో నాణ్యమైన వరి, పెసర విత్తనాలను మంగళవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, మండల వ్యవసాయాధికారిణి శృతి, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల రుద్రూర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జయప్రకాశ్, ఏఎంసీ డైరెక్టర్ బొంబాయి గంగాధర్, ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: పంటల సాగులో వ్యవసాయ శాస్త్రవేత్తలు ఇచ్చిన సూచనలు, సలహాలు పాటిస్తే పంట దిగుబడిని సాధించవచ్చని ప్రాంతీయ చెరుకు, వరి పరిశోధన స్థానం అధిపతి టి. అంజయ్య అన్నారు. మంగళవారం జక్రాన్‌పల్లిలో నాణ్యమైన విత్తనం రైతులకు నేస్తం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోటపాటి నర్సింహ నాయుడు, ఏవో దేవిక, శాస్త్రవేత్తరాకేష్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని జన్నేపల్లిలో మంగళవారం రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ రాంచందర్, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, సంజీవ రావు, బాల్‌రాజ్ గౌడ్, చామంతి రాజు, పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్: నాణ్యమైన విత్తనం రైతులకు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధ సంస్థ అయిన ప్రాంతీయ చెరకు పరిశోధన కేంద్రం రుద్రూర్ ద్వారా మంగళవారం నిజామాబాద్ రూరల్ మండలంలోని గుండారం గ్రామంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికా రులు హీర, విజయ్, రాకేష్, స్వాతి, జ్ఞానేశ్వర్, వసంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యంగా నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం అనే వినూత్న కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ప్రాంతీయ వరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త ఫిర్దోస్ సహనా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, ఏఎంసీ చైర్మన్ హన్మంతు, నాయకులు మనోహర్, సలీం, ఏఈవోలు గౌస్, సతీష్, సందీప్ పాల్గొన్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్, వ్యవసాయ యూనివర్సిటి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలకు మూల విత్తనాలను రుద్రూర్ శాస్త్రవేత్త జయప్రకాష్, మండల వ్యవసాయాధికారి సతీష్‌కుమార్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీలత, రంజిత్, మహేష్, లక్‌పతి, రైతులు మహిపాల్, సంతోష్, భూమన్న మరియు వ్యవసాయాధికారి హరీష్‌కుమార్, శాస్త్రవేత్త జయప్రకాష్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలూర్ : ఆలూర్ మండలం దేగాంలో మంగళ వారం రైతులకు సబ్సిడి విత్తనాలను ఏవో రాంబాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు వసుదాం, రమ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ దేగాం ప్రమోద్, మాజీ ఎంపీటీసీ మణిదీపిక , యాదగిరి, రైతులు పాల్గొన్నారు.



మధ్యలో నిలిచిపోయిన రామారెడ్డి ఆరోగ్య ఉప సబ్ సెంటర్ నిర్మాణ పనులు

అసంపూర్తిగా అభివృద్ధి పనులు

● నిలిచిన భవన నిర్మాణాలు ● పట్టించుకోని సంబంధిత అధికారులు

రామారెడ్డి, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజాప్రతి నిధులు, అధికారుల నిర్లక్ష్యంతో ముందుకు సాగడం లేదు. పల్లె ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వం పల్లె దవాఖాన పేరిట భవన నిర్మాణాలు చేపట్టింది. రామారెడ్డి సెక్షన్‌లో మూడు దవాఖానాల ఏర్పాటుకు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఒక్కో దవాఖానాకు 20లక్షల రూపాయల నిధులు కేటాయించారు. అయితే ఇప్పటి వరకు చేసిన పనులకు బిల్లులు రాలేవని దీంతో ప్రస్తుతం పనులను ఆపేస్తున్నామని కాంట్రాక్టర్లు పేర్కొంటున్నారు. రామారెడ్డి మండలంలో ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరు కాగా ఇదివరకు చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో మధ్యలో నిలిపివేశారు. రామారెడ్డి మండల కేంద్రంలో ఒకటి, ఇసన్న పల్లి గ్రామంలో ఒకటి, పోసానిపేట్ గ్రామంలో ఒకటి చొప్పున పనులు ప్రారంభించి నిర్మాణాలను మధ్యలో ఆపేయడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని త్వరగా పనులు పూర్తిచేసి ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.


పోసానిపేట్‌లో నిలిచిన ఆరోగ్య ఉప కేంద్రం పనులు

చిరుజల్లులకే చిత్తడి చిత్తడి!

» అసంపూర్తిగా కోనాపూర్-భూషన్ పేట్ రహదారి
» బురదలో కూరుకుపోతున్న వాహనాలు
» రాకపోకలకు ఇక్కట్లు పడుతున్న గ్రామస్థులు
» పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు


కోనాపూర్ ప్రధాన రహదారి ఇలా..




'ఆంధ్రజ్యోతి' పరిశీలన

గ్రామ శివారులోని రహదారిపై బురదలో ఇరుక్కున్న వాహనం

కమ్మర్‌పల్లి, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు రహదారులు చిరుజల్లులకే చిత్తడిగా మారుతున్నాయి. బురదమయంగా మారుతున్న రోడ్లపై రాకపోకలకు ఇక్కట్లు తప్పడం లేదు. వాహనాలు బురదలో కురుకుపోయి ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. కాలినడకన వెళ్లేవారికి సైతం ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని కోనాపూర్ నుంచి జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం భూషన్ రావుపేట్ గ్రామాలను కలిపే ప్రధాన రహదారి పనులు అసంపూర్తిగా మిగిలిపోవడంతో రెండు గ్రామాల ప్రజలు, వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోరుట్ల, ఖతలాపూర్, భూషన్ రావుపేట్‌తోపాటు చివరకు పంట పొలాలకు వెళ్లాలన్నా ఇక్కట్లు తప్పడం లేదు. అలాగే మండంలోని నర్సాపూర్ గ్రామం నుంచి వయా ఇనాయత్ నగర్, కోనాపూర్ గ్రామం వరకు బీటీ రోడ్డు మరమ్మతుల నిమిత్తం నాన్ ప్లానింగ్ పథకంలో 3 కోట్ల 16 లక్షల రూపాయలు, నర్సాపూర్ గ్రామం నుంచి వయా ఇనాయత్ నగర్, కోనాపూర్ గ్రామం మీదుగా జగిత్యాల జిల్లా భూషన్ రావుపేట్ గ్రామం వరకు డబుల్ రోడ్డు నిమిత్తం ఎస్డీఎఫ్ నిధుల నుంచి 65 కోట్ల 20 లక్షల రూపాయలను అప్పటి రోడ్లు భవనాలశాఖ మంత్రి, ప్రస్తుత బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నిధులు మంజూరి చేయించారు. 2023 జూలై 13లో నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అయితే సదరు కాంట్రాక్టర్ గ్రామానికి రెండు వైపులా రోడ్డును చదును చేసి మధ్యలో కంకరపోసి వదిలేశాడు. బీటీ నిర్మాణ పనులకు కొంత జాప్యం జరగడంతోపాటు అప్పుడే ఎన్నికలు రావడం.. ప్రభుత్వం మారడంతో పనులు మరుగునపడ్డాయి. దీంతో చిన్నపాటి వర్షాలకు సైతం ఈ రహదారి బురదమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారుతోంది. కోనాపూర్ గ్రామస్థులు ప్రతి పనికి కథలాపూర్, కోరుట్ల గ్రామాలకు తరచూ వెళ్తుంటారు. అయితే రోడ్డు బాగాలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మిగిలిన రోడ్డు పనులను త్వరగా పూర్తిచేయించాలని కోరుతున్నారు.

రేషన్ పంపిణీకి సర్వర్ సమస్య

» ఈ నెల నుంచి మూడు నెలల రేషన్ ఒకేసారి
» రేషన్ షాపులకు పరుగులు తీస్తున్న లబ్ధిదారులు
» నూతన సాఫ్ట్‌వేర్‌పై రేషన్ డీలర్లకు అవగాహన కరువు
» తరచూ సర్వర్ మొరాయించడంతో బియ్యం పంపిణీలో ఆలస్యం
» రేషన్ షాపుల వద్ద లబ్ధిదారులకు తప్పని పడిగాపులు



పెద్ద కొడప్‌గల్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలో రేషన్ పంపిణీకి సర్వర్ సమస్య ఎదురవుతోంది. గతంలో నెలకు ఒక సారి రేషన్ బియ్యాన్ని అందజేసే పౌరసరఫర శాఖ అధికారులు.. వర్షకాలం ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయనే ఉద్దేశ్యంతో ఈ నెల నుంచి మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వాలనే నిర్ణయించారు. దీంతో వినియోగదారులకు జూన్, జూలై, ఆగష్టు నెలలకు సంబంధించి రేషన్ అందజేస్తున్నారు. దీంతో లబ్ధిదారులు మూడు నెలల బియ్యం కోసం రేషన్ దుకాణాలకు పరుగులు తీస్తున్నారు. అయితే గతంలో రేషన్ డీలర్లు బియ్యం పంపిణీకి ఒక రకమైన యాప్‌ను వాడేవారు. ప్రస్తుతం మూడు నెలలకు సంబంధించిన రేషన్ పంపిణీకి ప్రస్తుతం పౌరసరఫరాల శాఖ అధికారులు కొత్తసాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తీసుకవచ్చారు. దీంతో ఈ సాఫ్ట్‌వేర్‌పై డీలర్లకు ఇంక అవగాహన రాకపోవడం, సర్వర్ సరిగా పనిచేయకపోవడంతో ఒక్కో వినియోగదారుడు బియ్యం తీసుకోవడానికి 15 నిమిషాల నుంచి 20 నిమిషాల సమయం పడుతోంది. గతంలో ఒక్కో వినియోగదారుడు బియ్యం తీసుకోవడానికి 2 నిమిషాల లోపు సమయం పడుతుంటే ప్రస్తుతం 20 నిమిషాల సమయం పడుతుండటంతో ఆలస్యం జరుగుతోంది. అంతేగాక మూడు నెలలకు సంబంధించిన రేషన్ తీసుకోవడానికి లబ్ధిదారులు 6 సార్లు వేలిముద్రలు పెట్టాల్సి రావడంతో ఆలస్యానికి మరింత కారణమవుతుందని తెలుస్తోంది. ఈ రేషన్ బియ్యంలో కేంద్రం నెలకు 5 కిలోలు, రాష్ట్ర ప్రభుత్వం 1కిలో చొప్పున బియ్యం అందజేస్తుంది. దీంతో ఒక లబ్ధిదారుడు 6 సార్లు వేలిముద్రలు వేయాల్సి ఉంటుంది. అంతేగాక గతంలో వేలిముద్రలు రాకుంటే కుటుంబ సభ్యుల్లో ఎవరికో ఒకరికి ఓటీపీ వస్తే దానిని చెప్తే రేషన్ అందించేవారు. ప్రస్తుతం కొత్త సాఫ్ట్‌వేర్‌లో ఓటీపీని తొలగించడంతో బయోమెట్రిక్ రానివారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంతేగాకుండా బియ్యం తూకం వేసిన తర్వాత వేయింగ్ మిషన్‌కు బ్లూటూత్ సమస్య ఉండటంతో మరింత ఆలస్యం జరుగుతోందని డీలర్లు వాపోతున్నారు. వేలిముద్రలు 6 సార్లు వేయడంతో పాటు, బియ్యం కూడా రాష్ట్ర ప్రభుత్వం కిలో ఇచ్చే కిలో చొప్పున 3 సార్లు తూకం వేయడం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే బియ్యం 5 కిలోలు మూడు సార్లు తూకం వేయడం ఇలా 6 సార్లు తూకం వేయడంతో మరింత సమయం పడుతోంది. దీంతో సర్వర్ సమస్యతో పాటు ఇతర సమస్యలు తలెత్తడంతో బియ్యం పంపిణీలో జాప్యం జరుగుతోందని రేషన్ డీలర్లు వాపోతున్నారు. ఈ ప్రక్రియ సజావుగా సాగాలంటే వేయింగ్ మిషన్‌కు బ్లూటూత్ తొలగించాలని డీలర్లు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



పిచ్చిమొక్కలతో వెల్లుట్ల క్రీడా ప్రాంగణం

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

● పట్టించుకోని అధికారులు

ఎల్లారెడ్డిరూరల్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులను ప్రోత్సహించి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి గత ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో వేల రూపాయల నిధులు కేటాయించి క్రీడాప్రాంగణాలను ఏర్పాటు చేశారు. క్రీడా పరికరాలను కూడా గ్రామపంచాయతీలకు అందించారు. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం కరువైంది. కనీసం క్రీడాప్రాంగణాలను వినియోగంలోకి తేవడంలో పూర్తిగా అధికారులు విఫలమవుతున్నారు. అత్యధిక గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు బోర్డులకే పరిమితం అవుతున్నాయి. క్రీడాప్రాంగణాల్లో పిచ్చిమొక్కలు, గడ్డి పెరిగి నిరుపయోగంగా మారాయి. ఎల్లారెడ్డి మండల పరిధిలోని వెల్లుట్ల, వెంకటపూర్, అజామాబాద్, తిమ్మారెడ్డి, కళ్యాణి, అన్నసాగర్ తదితర గ్రామాలలో క్రీడా మైదనాలు నిరుపయోగంగా మారాయి. అయా గ్రామాలలో క్రీడాప్రాంగణాన్ని చెత్త చెదారం, పిచ్చిమొక్కలు, గడ్డితో నిండిపోయాయి. పిల్లలు, యువకులు ఆటలాడుకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణాలు అనువుగా లేకపోవడంతో గ్రామసమీపంలోని ఖాళీగా ఉన్న పంట పొలాల్లో పిల్లలు ఆటలాడుతున్నారు. గ్రామ విస్తీర్ణాన్ని బట్టి అధికారులు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, షటిల్ వంటి క్రీడా సామగ్రి ఆయా గ్రామాలకు పంపిణీ చేశారు. కొన్ని చోట్ల ఖోఖో పోల్స్ ఏర్పాటు చేసి వదిలేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా మైదానాలను ఏర్పాటు చేయాలని పలువురు క్రీడాకారులు కోరుతున్నారు.



కళ్యాణి గ్రామంలోని క్రీడా ప్రాంగణం ఇలా..


ముప్కాల్‌లో వెలగని సెంట్రల్ లైటింగ్

'ఆంధ్రజ్యోతి' ఫోకస్


మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వారసంత

అలంకార ప్రాయంగా సెంట్రల్ లైటింగ్

» నిర్వహణ లోపంతో వెలగని వీధి దీపాలు
» చీకట్లోనే వార సంత నిర్వహణ
» ఇక్కట్లు పడుతున్న వ్యాపారులు
» పట్టించుకోని అధికారులు

ముప్కాల్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో రోడ్లు వెడల్పు చేసి మిరుమిట్లు గొలిపే విధంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ అలంకార ప్రాయంగా దర్శన మిస్తోంది. నిర్వహణ లోపంతో లైట్లు వెలగక చీకట్లోనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో జాతీయ రహదారి నుంచి దూలగుట్ట వరకు రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ కోసం అప్పటి రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రభుత్వం నుంచి రూ.5కోట్లు మంజూరు చేయించి పనులను ప్రారంభించారు. పట్టణ రోడ్లను తలపించే విధంగా పనులను చేపట్టారు. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి రోడ్డు మధ్యలో పచ్చదనం కోసం మొక్కలను నాటారు. అయితే బస్టాండ్ ప్రాంతంతో పాటు మరికొన్ని చోట్ల సెంట్రల్ లైటింగ్ వెలుగులు కాన రావడం లేదు. నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ ప్రాంతంలో వీధి దీపాలు లేక రాత్రివేళ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వారం సంతలో ఇబ్బందులు

మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ప్రతి మంగళవారం వారసంత నిర్వహిస్తుంటారు. వివిధ మండలాల నుంచి వ్యాపారులు వచ్చి తమ దుకాణాలు ఏర్పాటు చేసుకుంటారు. పరిసర గ్రామాల నుంచి సరుకుల కొనుగోలుకు ప్రజలు అధిక సంఖ్యలో వస్తుంటారు. వారికి రాత్రి సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంతేకాకుండా ముప్కాల్‌లో వాణిజ్యపరంగా వ్యాపారాలు జోరుగా సాగుతుంటాయి. వీటికోసం వచ్చే ప్రజలు ఇతర గ్రామాల వారికి రాత్రి సమయంలో ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరకపోవడంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి సెంట్రల్ లైటింగ్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

చీకట్లోనే వ్యాపారాలు చేస్తున్నాం..

: జాకీర్ హుస్సెన్, చిరువ్యాపారి

కొన్ని సంవత్సరాలుగా బస్టాండ్ ప్రాంతంలో చిరువ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. కొన్ని నెలలుగా రాత్రి సమయంలో సెంట్రల్ లైటింగ్ దీపాలు వెలగకపోవడంతో చీకట్లోనే వ్యాపారాలు చేయాల్సి వస్తోంది. దీంతో గిరాకీలు లేకుండా పోతున్నాయి. దీని కారణంగా తమ వ్యాపారాన్ని ముందుగానే మూసివేయాల్సి వస్తోంది. అధికారులు వెంటనే సెంట్రల్ లైటింగ్ దీపాలు బాగుచేయించాలి.

ఘనంగా బోనాలు



లింగంపేట, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం భూలక్ష్మమ్మ, ఎలిమె లక్ష్మమ్మలకు మున్నూరు కాపులు ఘనంగా బోనాలను సమర్పించారు. మహిళలు శోభాయాత్రగా భూలక్ష్మమ్మ ఆలయం వరకు వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురసి, పాడి పంటలు, పిల్ల పాపలతో గ్రామాన్ని చల్లగా చూడాలని అమ్మవార్లను మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చందుతోపాటు మున్నూరు కాపులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే మెంగారంలో దుర్గమ్మకు బోనాలు తీశారు.



పొల్కంపేటలో ఎడ్లబండ్ల ప్రదక్షిణ

లింగంపేట, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొల్కంపేటలో మంగళవారం రేణుకా ఎల్లమ్మకు, సీరియాల గౌరమ్మ ఆలయాల వద్ద ఎడ్ల బండ్ల ప్రదక్షిణ నిర్వహించారు. ఏటా వర్షాకాలం ఆరంభంలో గ్రామ దేవతలకు ఉత్సవాలు నిర్వహించి పూజలు చేస్తారు. అందులో భాగంగా వారం రోజులు పాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ప్రతీ కుల సంఘం నుంచి ఒక ఎడ్ల బండి చొప్పున బండ్ల ప్రదక్షిణను నిర్వహించి, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

ఐటీఐ కోర్సులలో ప్రవేశాలకు
దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఐటిఐ, ప్రైవేటు ఐటీఐ, మైనార్టీ ఐటీఐ, ఆధునిక సాంకేతిక కేంద్రాలలో ఆగస్టు 2025 సెషన్‌కు గాను ఐటిఐ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ బాలికల ఐటీఐ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 2, 2025 నుంచి జూన్ 21, 2025 వరకు అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని 5 ప్రభుత్వ ఐటీఐలతో పాటు 3 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, 3 ప్రైవేటు ఐటీఐలలో అడ్మిషన్ల కోసం 14 సంవత్సరాలు పైబడిన అభ్యర్థులు అర్హులని అడ్మిషన్లకు వయస్సు పరిమితులు లేవని ఆయన తెలిపారు. అభ్యర్థులు కోర్సులు, విద్యార్హతలకు సంబంధించిన వివరాలను ఐటీఐ.తెలంగాణ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో చూడాలన్నారు. అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని అప్‌లోడ్ చేయాలన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ ఎస్సెస్సీ మెమో ప్రకారం వివరాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9948195654, 9490057403 నెంబర్లను సంప్రదించాలన్నారు.

డిగ్రీ పరీక్షల్లో 678 విద్యార్థుల గైర్హాజరు

డిచ్‌పల్లి, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ పరీక్షల్లో మంగళవారం 678 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు ఆడిట్‌సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం జరిగిన పరీక్షలో 3331 మందికి గాను 2992 మంది హాజరుకాగా 339 మంది గైర్హాజరు అయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 3185 మంది విద్యార్థులకు గాను 2854 మంది హాజరుకాగా 331 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు.

ప్రతీ వాహనదారుడు ధృవీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలి



వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న దృశ్యం

సదాశివనగర్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): వాహనానికి సంబంధించిన ధృవీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలని, ధృవీకరణ పత్రాలు సక్రమంగా ఉంటేనే వాహనంపై బయటకు రావాలని సదాశివనగర్ ఎస్సై రంజిత్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 44వ జాతీయ రహదారిపై మంగళవారం వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిబంధనల ప్రకారమే ప్రతిఒక్కరూ వాహనాలను నడపాలని, పనుల మీద బయటకు వెళ్లినప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. పోలీసులు ఎక్కడికక్కడ వాహనాల తనిఖీలు చేశామని, వాహనాల ధృవీకరణ పత్రాలు తప్పకుండా వెంట ఉంచుకోవాలన్నారు. రోడ్డు నియమాలను పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

కులవృత్తి పరికరాల అందజేత


కులవృత్తి పరికరాలను అందజేస్తున్న దృశ్యం

బాన్సువాడటౌన్ , జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద లబ్ధిదారులకు మంగళవారం బీజేపీ నాయకులు కులవృత్తి పరికరాలు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ అన్ని రకాల కృలవత్తుల వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. వ్యక్తి గత రుణం అందజేస్తూ ఆదుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణధ్యక్షుడు కోనాల గంగారెడ్డి , జిల్లా కార్యదర్శి శంకర్‌గౌడ్, చీకట్ల రాజు, ఉమేశ్ తదితరులున్నారు.

కొచ్చెరి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు


కొచ్చెరి మైసమ్మ అమ్మవారు

నసురుల్లాబాద్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): నసు రుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులో గల కొచ్చెరి మైసమ్మ ఆలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. ఆలయానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కాకుండా వివిధ మండలాల భక్తులు వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మెక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం కొచ్చెరి మైసమ్మ తల్లి అని అన్నారు. అనంతరం భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో సహ పంక్తి భోజనాలు చేశారు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆల యకమిటీ సభ్యులు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు.

'అటవీభూములు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు'

గాంధారి, జూన్ 3(ఆంధ్రజ్యోతి): మండలంలో అడవులను నరికి వేసి భూములను ఆక్రమించుకుంటూ, అధికారుల విధులకు ఆటంకం కలిగేస్తే ఉపేక్షించేది లేదని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. రెండు రోజుల క్రితం అటవీ సిబ్బందిని అడ్డుకుని విధులకు ఆటంకం కలిగించిన గుడిమెనుక తండా, బానోతు రంగు, తిమ్మాపూర్ శివారులో అటవీప్రాంతాన్ని చదునుచేస్తున్న జాత్రోతు శ్రీను, సోమారంతండాకు చెందిన వారిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. అటవీభూములు దున్నుతున్న ట్రాక్టర్లను, వాహనాలను సీజ్‌చేసి, భూములను చదునుచేసి, బెదిరింపులకు పాల్పడినవారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు.

పీఎంపీలపై కేసు నమోదు

గాంధారి, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మెడికల్ యాక్ట్ ప్రకారం మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్న నలుగురు పీఎంపీలు, ఆర్ఎంపీలపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులను నిర్వహిస్తు చికిత్సలుచేయడం, బెడ్స్ ఏర్పాటుచేయడంతో పాటు సెలెన్స్ పెషంట్లకు ఎక్కించడం చేస్తున్నారని తెలిపారు. మెడికల్ కౌన్సిల్ గత నెల నోటీసులు ఇవ్వడంతో గాంధారి పోలీసులు కేసులు నమోదు చేశారని తెలిపారు. మండల కేంద్రంలోని ఓ ఆర్ఎంపీ పిల్లల వైద్యుని అని చెప్పుకుంటూ ఆసుపత్రిలో బెడ్స్ ఏర్పాటుచేసి సొంతంగా మెడికల్ నిర్వహిస్తు ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఇదివరకే ఫిర్యాదులు వచ్చినట్లు సమాచారం. మెడికల్ కౌన్సిల్ అధికారులు లీగల్ నోటీసులు ఇవ్వడంతో విషయం బయటపడింది. దీంతో ఎస్ఐ నలుగురు పీఎంపీలపై కేసులు నమోదు చేశామని తెలిపారు.

బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఎల్లారెడ్డిరూరల్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన గోవర్ధన్ నాలుగు సంవ త్సరాల క్రితం అమెరికాకు వెళ్లి ఎంఎస్ పూర్తిచేసి అక్కడే ఉద్యోగం చేసేవాడు. ఇటీవల అమెరికాలో గుండెపోటుతో మృతిచెందగా మంగ ళవారం మృతదేహం తిమ్మారెడ్డి గ్రామానికి చేరింది. మాజీఎమ్మెల్యే సురేందర్ అంత్యక్రియల్లో పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

నాయక్‌పోడ్ ఆత్మీయసమ్మేళనం


ఆత్మీయసమ్మేళనంలో పాల్గొన్న నాయకులు

మహమ్మద్‌నగర్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని సొసైటీ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ఆదివాసి నాయక్‌పోడ్ ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్య క్షుడు రాంచందర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అధికారులకు నాయక్‌పోడు తెగమీద అవగాహన లోపం ఉండడం వల్లే కులం సర్టిఫికెట్ మంజూరు విషయంలో లోపం జరుగుతుందని తెలిపారు. అనంతరం నాయక్‌పోడు సంస్కృతి, సంప్రదాయాల గురించి వివరించారు. కార్యక్రమంలో నిజామా బాద్ జిల్లా సేవా సంఘం అధ్యక్షుడు గాండ్ల రాంచందర్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు శంకర్, నిర్మల్ జిల్లా సాంస్కృతిక కార్యదర్శి రవికుమార్, రాష్ట్ర ఉద్యోగసంఘం కార్యవర్గసభ్యులు సునిల్, నిర్మల్ జిల్లా ప్రధానకార్యదర్శి భోజన్న, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటయ్య, సాయిలు, వెంకట్, జిల్లా లోని మండల,అధ్యక్ష,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

● సబ్‌కలెక్టర్ కిరణ్మయి

బీర్కూర్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సబ్‌కలెక్టర్ కిరణ్మయి సూచించారు. మంగళవారం బీర్కూర్ మండలం అన్నారం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సుకు సబ్‌కలెక్టర్ కిరణ్మయి హాయరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూ భారతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రైతులు తమకేమైన భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సదస్సులో రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం అధికారులకు దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో అంజు, తహసీల్దార్ లత, డీటీ రవికుమార్, ఆర్ఐ పూల్ సింగ్, రైతులు పాల్గొన్నారు.

మద్నూర్ : గతంలో జరిగిన తప్పులను సరిచేసేందుకు రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళనం చేసి భూ పరిపాలన ప్రజల వద్దకు తీసుకెళుతున్నామని మద్నూర్ తహసీల్దార్ ముజీబ్ వెల్లడించారు. మంగళవారం ఉమ్మడి మద్నూర్ మండలంలోని దన్నూర్, సిర్పూర్ గ్రామాలలో భూభారతి గ్రామ సదస్సులను నిర్వహించారు. మద్నూర్ మండలంలో తహసీల్దార్ ముజీబ్ ఆధ్వర్యంలో డోంగ్లి మండలంలో సిరిపూర్ గ్రామంలో భూభారతి గ్రామ సదస్సులను నిర్వ హించారు. . వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామని సూచించారు.

నసురుల్లాబాద్ : నసురుల్లాబా ద్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సువర్ణ అన్నారు. మంగళవారం మండలంలోని కాంశె ట్‌పల్లి గ్రామంలో రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ బావయ్య, గిర్దావర్ వెంకటస్వామి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

● పరిశీలించిన ఆర్డీవో వీణ

దోమకొండ : మండలంలోని చింతమాన్‌పల్లి గ్రామంలో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సు మంగళవారం నిర్వహించినట్లు తహసీల్దార్ సుధాకర్ తెలిపారు. కాగా గ్రామంలో 60 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. సదస్సును ఆర్డీవో వీణ పరిశీలించి పలుసూచనలు చేశారు. 16 వరకు రెవెన్యూ సదస్సులు కొనసాగుతాయని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రేఖ, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

భిక్కనూరు : ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని భిక్కనూరు తహసీల్దార్ సునీత అన్నారు. మంగళవారం భిక్కనూరు మండలంలోని లక్ష్మీదేవునిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సులను తహసీల్దార్ ప్రారంభించి మాట్లాడారు.


అన్నారంలో రైతులతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రోజ, ఆర్ఐ బాలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : మండలంలో నెలకొని ఉన్న భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం గ్రామాల వారీగా భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని మండల తహసీల్దార్ దశరథ్ తెలిపారు. మంగళవారం మండలంలో భూభారతి రెవిన్యూ సదస్సులు మండలంలోని తుప్దాల్, చిన్న తక్కడ్‌పల్లిలో ప్రారంభం కాగా తహసీల్దార్ తుప్దాల్ గ్రామంలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్నారు. రెవిన్యూ సదస్సుల సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలంటూ సదస్సులో అధికారులకు దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీలార్ రవికాంత్, ఆర్ఐ అంజయ్య, ఎంపీఎస్‌వో సాయిలు పాల్గొన్నారు.

మహమ్మద్‌నగర్:తెల్గాపూర్, సింగితం గ్రామాల్లో రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులతో కలిసి భూభారతి రెవెన్యూ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సవా యిసింగ్ మాట్లాడారు.

12 కిలోల గంజాయి పట్టివేత

కామారెడ్డిటౌన్,జూన్ 3(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో 12 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ సంపత్‌కృష్ణ తెలిపారు. నిజామాబాద్ జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరిటెండెంట్ హన్మంత్‌రావు ఆదేశాల మేరకు కామారెడ్డి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సలబాత్‌పూర్ నుంచి నాందేడ్‌కు వెళ్తున్న నాగవల్లిఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు నిర్వహించారు. 12 కిలోల గంజాయి లభ్యమైందని తెలిపారు. గంజాయి విలువ రూ.6లక్షల వరకు ఉంటుందని తెలిపారు. నిందితులు పరారీలో ఉన్నారని వారి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గంజాయి కాని ఇతర మత్తుపదార్థాలు కాని అమ్మిన, రవాణాచేసిన, సేవించిన ఎన్‌డీపీఎస్ చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ విక్రమ్‌కుమార్, ఆర్‌పీఎఫ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ రవీంద్రబాబు, సిబ్బంది దేవకుమార్, ఎంకే తివారి, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తుషాక్‌తో కార్మికుడికి తీవ్ర గాయాలు

నాగిరెడ్డిపేట, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకంపల్లి గ్రామశివారులో గల విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏబీ స్విచ్ సరిచేస్తున్న క్రమంలో మంగళవారం ఒకరికి గాయాలయ్యాయి. నాగిరెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన క్యాజువల్ లేబర్‌గా పనిచేస్తున్న బోయినియాదగిరికి విద్యుత్తు షాక్ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. మండలంలోని తాండూర్ సబ్‌స్టేషన్ పరిధిలోగల వెంకంపల్లి గ్రామ శివారులోని ఎస్ఎస్ 2 ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోవడంతో ఈ విషయమై గ్రామస్తులు సంబంధిత లైన్‌మెన్ మన్సూర్‌కు సమాచారం అందించారు. దీంతో లైన్‌మెన్ మన్సూర్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏబీ స్విచ్ మరమ్మతు పనులు చేయాలంటూ క్యాజువల్ లేబర్ యాదగిరికి సూచించారు. యాదగిరి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మరమ్మతు పనులు చేపట్టడంతో విద్యుత్ సరఫరా జరిగి యాదగిరి విద్యుత్తు షాక్‌కు గురై తీవ్రంగా గాయపడినట్టు స్థానికులు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేర్లు లేకపోవడంపై సబ్ కలెక్టర్ విచారణ


బీర్కూర్‌లో విచారణ చేపడుతున్న సబ్ కలెక్టర్

బీర్కూర్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జాబితాలో తమ పేర్లు లేకపోవడం పట్ల ఆగ్రహానికి గురైన బీర్కూర్ లోని పోచారం కాలనీ వాసులు ఆదివారం ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ విషయమై బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి స్పందించారు. మంగళవారం బీర్కూర్‌కు చేరుకుని గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. రాస్తారోకో చేసిన వారితో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ జాబితాలో తమ పేర్లు రాలేదని, ఎందుకు రాలేదో తెలియదన్నారు. ప్రజా పాలనలో ఇళ్ల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నామని, అప్పుడు తమ పేర్లు జాబితాలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం మరోజాబితా తయారు చేశారని అందులో తమ పేర్లు లేవన్నారు. స్థానిక నాయకులు ఇళ్లు కట్టుకోమని చెప్పడంతో అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్నామన్నారు. అనంతరం సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం గైడ్‌లైన్స్ ప్రకారం ఇళ్లు నిర్మించుకున్న వారికే బిల్లులు మంజూరు అవుతాయని అన్నారు. అధికారులు ఇళ్లు కట్టుకోమని ఎవరైనా చెప్పరా, అలా చెప్తే వారిని బాధ్యులను చేస్తానని అన్నారు. తమకు ఇళ్లు మంజూరు చేసి, బిల్లులు ఇప్పించి న్యాయం చేయాలని పలువురు సబ్ కలెక్టర్‌ను కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

మూడు నెలల బియ్యం పంపిణీ చేయాలి

రేషన్ లబ్ధిదారులకు మూడు నెలలకు సంబంధించిన బియ్యం విధిగా పంపిణీ చేయాలని సబ్‌కలెక్టర్ కిరణ్మయి రేషన్ డీలర్లకు ఆదేశించారు. మంగళవారం బీర్కూర్ మండలం అన్నారం గ్రామంలో రేషన్ షాపును సబ్‌కలెక్టర్ తనిఖీ చేశారు. లబ్ధిదారులకు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేస్తున్నారా అని గమనించారు. లబ్ధిదారులతో ఆమె నేరుగా మాట్లాడీ బియ్యం సరిగ్గా అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట అంజు, తహసీల్దార్ లత, డీ టీ రవికుమార్, ఆర్ఐ పూల్‌సింగ్, తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం గైడ్‌లైన్స్ ప్రకారం ఇళ్ళు నిర్మించుకోవాలి

ఇందిరమ్మ పథకం గైడ్ లైన్స్ ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం ఆమె బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో పర్యటించారు. ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించి మార్కౌట్ ఇప్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులు ఇందిరమ్మ పథకం గైడ్ లైన్స్ ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం గైడ్ లైన్స్ అతిక్రమించి ఇళ్లు నిర్మించుకుంటే బిల్లులు మంజూరు కావని అన్నారు. ఆమె వెంట అంజు, తహసీల్దార్ లత, డీటీ రవి కుమార్, ఆర్ఐ పూల్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలి

భిక్కనూరు, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంచుకుని సాగుచేయాలని తద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టీ.అరుణ్‌బాబు అన్నారు. మంగళవారం భిక్కనూరు మండల కేంద్రంలోని రైతువేదికలో నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో నరేంద్ర, ఏఈవోలు వినోద్, లిఖీత్, మౌని క, రైతులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ : నిజాంసాగర్ మండలం అచ్చంపేట రైతువేదికలో మంగళవారం రైతులకు విత్తనాల సంచులను పంపిణీ చేశారు. ప్రతి గ్రామంలో ముగ్గురు చొప్పున రైతులకు ఈ విత్తన సంచులను పంపిణీ చేశామని వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్ తెలిపారు. ఈ విత్తనాలను సాగుచేసి వచ్చిన ధాన్యాన్ని విత్తనంగా మార్చి గ్రామంలోని మిగిలిన రైతులకు తక్కువ ధరకు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం కలిసి సంయుక్తంగా చేపట్టిన నాణ్యమైన విత్తనము. రైతన్నకు నేస్తం అనే కార్య క్రమాన్ని రైతు వేదికలో నిర్వహించి రైతులకు వర్షాకాలం సాగు పట్ల అవగాహన చేశారు.


భిక్కనూరు రైతువేదికలో విత్తనాలను అందజేస్తున్న దృశ్యం

కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి సాగర్ ఉన్నారు.

మహమ్మద్‌నగర్ :మహమ్మద్‌నగర్ మండల కేంద్రంలోని రైతువేదికలో రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా ఏవో నవ్య విత్తనాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో ఏఈ వోలు మధుసూదన్‌రావు, ఏఈవో రేణుక, మండల యూత్ అధ్యక్షుడు ఆకాష్, జిల్లా ఎస్‌టీసెల్ అధ్యక్షుడు లోక్యనాయక్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిరూరల్ : ఎల్లారెడ్డి మండల పరిధిలోని మీసన్‌పల్లి గ్రామరైతు వేదికలో మంగళవారం జయశంకర్ తెంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనం రైతుకు నేస్తం అనే కార్యక్రమాన్ని శాస్త్రవేత్త విజయ్‌కుమార్, ఏవో నదిముద్దిన్ నిర్వహించారు.

స్కానింగ్ సెంటర్లు నిబంధనలు పాటించాలి

కామారెడ్డిటౌన్,జూన్ 3(ఆంధ్రజ్యోతి): పీసీపీ ఎన్‌డీటీ (ప్రి కన్‌స్ట్రషన్ అండ్ ప్రినటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్) జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు డీఎంహెచ్‌వో చంద్రశేఖర్ తెలిపారు. జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్లు పీసీపీఎన్‌టీడీ ఫామ్ ఎఫ్ ను తప్పనిసరిగా నమోదుచేయాలని, ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు జరిగేలా చూడాలని తెలిపారు. ప్రతినెల ఫామ్‌ఎఫ్ సర్టిఫికెట్లను వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అందించాలని సూచించారు. ప్రోగ్రాం అధికారి జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్‌లను పర్యవేక్షించాలని, పర్య వేక్షణలో నమోదైన లోటుపాట్లను వివరించాలని తెలిపారు. పీసీపీ ఎన్‌డీటీ యాక్ట్ పోస్టర్, స్కానింగ్ రుసుము వివరాలను, స్కానింగ్ సెంటర్ వేచియుండే గదిలో అతికిం చాలని తెలిపారు. సమావేశంలో డాక్టర్ అనురాధ, ప్రోగ్రాం ఆఫీసర్ విజయశిల, శిరిష, లీగల్ నిపుణులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న డీయంహెచ్‌వో చంద్రశేఖర్

నిజాంసాగర్‌లో గల్లంతైన

మృతదేహాల వెలికితీత

(5వ పేజీతరువాయి)

చదువుతున్నాడు. నవీన్ బైక్ మెకానిక్‌గా పని చేస్తున్నాడు. రాజలింగం, ఎల్లమ్మ దంపతులకు బెస్త హర్షవర్ధన్ ఏకైక పుత్రుడు కావడంతో వారికి పుత్రశోకం మిగిలింది. నవీన్ తల్లితోపాటు తమ్ముని కూడా గతంలో కోల్పోయాడు. తండ్రి సామెల్‌తోపాటు జీవనం గడుపుతున్నారు. మధుకర్ గౌడ్ కుటుంబం బొగ్గుగుడిసే వద్ద హోటల్ నడుపుతున్నారు. ఈ 12 మంది స్నేహితులు క్రికెట్ టీంగా ఏర్పడి తరచుగా క్రికెట్ ఆడేవారని, స్నేహితులు ముగ్గురు నీటిలో మృతిచెందడంతో తోటి స్నేహితులు కన్నీరుమున్నీరవుతున్నారు. మూడు గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. నిజాంసాగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

ప్రాణాలు తీస్తున్న నిర్లక్ష్యం!

(5వ పేజీతరువాయి)

చెరువు లోతు తెలియక అందులో మునిగి మృత్యువాత పడుతున్నారు. కొన్నిచోట్ల బురద కారణంగా అందులో చిక్కుకుని మునిగిపోతున్నారు. కొందరు సెల్ఫీమోజుతో ప్రాజెక్ట్‌లో పడిపోయి చనిపోతున్నారు. చెరువులు, కుంటల్లో మునిగి చనిపోతున్న వారిలో పిల్లలు, యువతే అధికంగా ఉంటున్నారు. సరదాగా ఈత కొట్టడానికి వెళ్లి అజాగ్రత్తగా ఉండడం వల్ల విలువైన ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి.

టెక్నికల్‌కోర్సు సర్టిఫికెట్లను తీసుకోవాలి

కామారెడ్డిటౌన్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ) సర్టిఫికెట్లను తీసుకోవాలని డీఈవో రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రాయింగ్ లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్ అండ్ టైలరింగ్ ఎంబ్రాయిడరి లోయర్ గ్రేడ్, టైలరింగ్ ఎంబ్రాయిడరి హయ్యర్ గ్రేడ్ పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులు వర్జినల్ మెమోలు డీఈవో కార్యాలయం నుంచి బుధవారం నుంచి తీసుకోవాలని తెలిపారు.

రిటైర్‌మెంట్ వయస్సు పెంపు అశాస్త్రీయం

కామారెడ్డిటౌన్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల, ఉపాధ్యాయుల రిటైర్‌మెంట్ వయస్సు పెంపు అశాస్త్రీయమని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ విజయ రామరాజు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. నిరుద్యోగులకు వ్యతిరేకంగా ఉంటే అంశంగా ఈ నిర్ణయం ఉందని భావిస్తున్నామని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే ఆ ఆలోచనలు విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం సవరించాలని, మరోసారి పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలని అన్నారు.

అలుగు వర్షినిని కార్యదర్శి నుంచి తొలగించాలి

కామారెడ్డిటౌన్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సొసైటీ(టీజీఎస్‌డబ్ల్యుఆర్‌ఈఐఎస్) కార్యదర్శి డాక్టర్ వి.ఎస్ అలుగువర్షిని కార్యదర్శి నుంచి తొలగించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకులబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలలహక్కులను కాలరాస్తున్న వర్షినిని తొలగిస్తు ఆమెపై రాష్ట్రప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

కులవృత్తి పరికరాల అందజేత

బాన్సువాడటౌన్ , జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద లబ్ధిదారులకు మంగళవారం బీజేపీ నాయకులు కులవృత్తి పరికరాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ అన్ని రకాల కృలవత్తుల వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. వ్యక్తి గత రుణం అందజేస్తూ ఆదుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు కోనాల గంగారెడ్డి , జిల్లా కార్యదర్శి శంకర్‌గౌడ్ , చీకట్ల రాజు , ఉమేశ్‌ఉన్నారు.

భక్త మార్కండేయ స్వామి ప్రతిష్ట మహోత్సవం

కామారెడ్డిటౌన్,జూన్ 3(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్డులో గల శ్రీ భక్త మార్కండేయ స్వామి శివపంచాయతన దేవత యంత్రమూర్తి స్థిర ప్రతిష్ట మహోత్సవం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. వేదపండితులు గంగవరపు ఆంజనేయ శర్మఆధ్వర్యంలో నాదస్వరం, శాంతి పాటము,గురు ప్రార్థన, గోపూజ, ధ్వజారోహణం, గణపతిపూజ, కలశస్థాపన పూజ,అగ్నిప్రతిష్టాపనం, కుటిరశాంతిహోమం తదితర పూజలు నిర్వహించారు.

'సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో పయనించాలి'

సదాశివనగర్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): బంజారా ఆరాధ్య గురువు సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో ప్రతిఒక్కరూ పయనించాలని ఆల్ ఇండియా బంజార సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ అన్నారు. మంగళవారం సదాశివనగర్ మండలంలోని మర్కల్ ఆశోక్‌కళ్యాణ మండపంలో ఆల్ ఇండియా బంజార సేవా సంఘం సర్వసభ్య సమావేశాన్ని ఉపాధ్యాయ అధ్వ ర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైప రాములు నాయక్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకు సంత్ సేవా లాల్ చూపిన తోవ ఆదర్శమని అన్నారు. అనంతరం కామారెడ్డి జిల్లా బంజారా సేవాసంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షు డిగా రాథోడ్ సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బానోత్ శ్రీనివాస్ నాయక్‌కు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బంజారా సేవా సంఘం ప్రతినిధులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి
దర్శన్ - కరాటే కిడ్
ప్రియా 70 - ఖలేజా
ప్రియా 35 - సింగిల్

బాన్సువాడ
మహేశ్వరి -భైరవం
వెంకటేశ్వర - ఎక్స్‌రోడ్డు

చికెన్ ధరలు



రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

